నేటి దినపత్రిక

# సూర్య

శనివారం
3 ఫిబ్రవరి
2024
పేజీలు 8

పల్నాడు జిల్లా




## జగన్నినాదంలో...
# జయహో బీసీ

**నేటి దిన పత్రిక సూర్య బ్యూరో, పల్నాడు జిల్లా**



రాజకీయాలు మారుతున్నాయి. మనుషుల్లోని భావజాలం మారుతోన్న క్రమంలో సమాజపరిణామం కూడా మారుతోంది.రాజకీయాలు కొత్త పుంతలు తొక్కుతోన్న నేపథ్యంలో రాజకీయం తెలుసుకోవాలన్న కాంక్షతోపాటుగా తాముకూడా రాజకీయంగా ఎదగాలన్న భావనకు వస్తున్నారు. ఈనేపథ్యంలో కుల సమాజం వైపు పరుగులు పెరుతోన్న రాజకీయంలో తమ పాత్ర ఎక్కడ ఉందన్న యోచన ప్రతి సామాజిక కులంలో కనిపిస్తోంది.75 ఏళ్ళ స్వాతంత్ర భారతావనిలో రాజీకీయాలు పెద్ద సామాజిక వర్గాలే చేసేవి. 1985 నుంచి సాంప్రదాయ రాజకీయాలకు తెలరపడింది. డబ్బే లక్ష్యంగా చేసుకుని రాజకీయాలు నడుస్తున్నాయి. సుమారు మూడు దశాబ్దాలు డబ్బే ప్రధానంగా చేసుకుని రాజకీయాలు నడిపిన నేపథ్యంలో ప్రస్తుతం కులాల రాజకీయం మొదలైంది. ముఖ్యంగా బీసీ ప్రాధాన్యత పెరిగింది.గతంలో బీసీలను వేరువేరుగా చేసి రాజకీయాలు నడిపిన పార్టీ నిజసకవరూపం తెలుసుకున్న బీసీలు తమకు ప్రధాన్యత నిస్తేనే మీకు మద్దతు ఇస్తామని వెలుగెత్తి చాటుతున్నారు. తెలుగుదేశం ఆవిర్భావం జరిగన తరువాత అప్పటి

మిగతా 3వ పేజీలో

**సంఘటితం అవుతోన్న బీసీలు**


- బీసీలను గెలిపించుకోవాలన్న కసి
- నర్సరావుపేటలో 75 ఏళ్ళ చరిత్రను మారుస్తాం
- బీసీలకు టిక్కెట్లు ఇచ్చే ఏ పార్టీకైనా మద్దతు
- భవిష్యత్తు రాజకీయం బీసీ నినాదమే



3 లో

విశ్లేషణాత్మక కథనాలు అందిస్తున్న

## నేటి దినపత్రిక సూర్య



3 లో

## త్వరలో మార్కెట్లోకి "భారత్ రైస్"

# ఇష్టంతో ఆడితేనే విజయం




**అంతర్జాతీయ హాకీ క్రీడాకారిని రజిని**

**వినుకొండ మేజర్ న్యూస్:** కష్టపడి చదువుకోవడమే కాకుండా ఇష్టంతో ఆటలాడితే ఉన్నత శిఖరాలకు ఎదగవచ్చునని అంతర్జాతీయ హాకీ క్రీడాకారిని రజిని అన్నారు. బొల్లాపల్లి మండలం వెల్లటూరు గ్రామంలో రజినీకి అభినందన సభ, విద్యార్థులకు అవగాహన సదస్సును ఏర్పాటు చేయగా, ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. 17 సంవత్సరాలు కష్టపడినందువలన నేడు ఈ స్థాయికి ఎదిగానని ఎన్నో ఆటుపోటులను ఎదుర్కొని ఉన్నత శిఖరాలకు ఎదిగి నేడు దేశంలోనే రజిని అంటే గుర్తింపు సంపాదించుకున్నానని తెలిపారు. మారుమూల ప్రాంతంలోని చిన్న గ్రామంలో పుట్టి, ఒక ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించి, 2008 నుండి కష్టపడుతూ ఉపాధ్యాయులు, కోచ్‌లు చెప్పినవి పాటించినందు వలనే నేడు దేశ హాకీ టీమ్‌కు కెప్టెన్‌గా ఉంటూ, దేశం తరఫున ఇతర దేశాలలో ఆటలాడి పలు దేశాలతో పోటీపడి, దేశ ప్రజలు గర్వించదగిన విధంగా ఎదుగుతూ, అనేక పథకాలు తేవడంతో పాటు దేశ రాష్ట్ర ప్రముఖులతో అనేక సన్మానాలు అందుకున్నారని, అయినా అందని సంతృప్తి, దక్కని ప్రేమ ,మా మెట్టినిల్లైన వెల్లటూరు గ్రామంలో దక్కిందని ఆమే సంతోషం వ్యక్తం చేశారు. ఇన్ని సంవత్సరాల వయసులో నా చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసిన వెల్లటూరు జడ్పీ ఉన్నత పాఠశాల అధ్యాపక బృందాన్ని విద్యార్థులను ఎన్నటికీ మరువలేనని తెలిపారు. పాఠశాలలో పలువురు ప్రముఖులు ప్రసంగిస్తూ వెల్లటూరు గ్రామవాసిగా ఎల్లప్పుడూ మా మనసుల్లో నిలిచిపోతారని, చిన్నారుల్లో నింపిన ఉత్తేజం వారి ఉన్నత శిఖరాల ఎదుగుదలకు

మిగతా 3వ పేజీలో







## తెలుగు యువత వినూత్న నిరసన



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్

రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు సత్తెనపల్లి తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి కన్నా లక్ష్మీనారాయణ సూచనల మేరకు నియోజకవర్గ తెలుగు యువత ఆధ్వర్యంలో పట్టణంలోని తాలూకా సెంటర్లో అంబేద్కర్ విగ్రహం వద్ద మెగా డిఎస్సీ పేరుతో దగా చేసిన జగన్ సర్కారుకి నిరసన తెలియజేశారు. చెవిలో పువ్వులు పెట్టుకుని...వేలాది టీచర్ పోస్టుల ఖాళీలు భర్తీ చేసేందుకు మెగా డిఎస్సీ వేస్తానని ఎన్నికలకి ముందు హామీ ఇచ్చిన జగన్, సీఎం అయ్యాక ఐదేళ్ల కాలక్షేపం చేసి ఒక్క పోస్టు భర్తీ చేయలేదన్నారు. నెలరోజుల్లో సీఎం కుర్చీ దిగే తరుణంలో నిరుద్యోగ యువతని మరోసారి మోసం చేసేందుకు డిఎస్సీ ఫేక్ నోటిఫికేషన్ విడుదల చేశారు. ఇలాంటి దొంగ నోటిఫికేషన్లు యువత నమ్మరు జగన్ ప్రభుత్వాన్ని గద్దించటానికి నిరుద్యోగ యువత అందరూ కూడా సిద్ధంగా ఉన్నారని తెలుగు యువత నాయకులు తెలియజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి వక్కంటి అజయ్ కుమార్, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు చిన్నబోయిన రాఘవ యాదవ్, పల్నాడు జిల్లా తెలుగు యువతఉపాధ్యక్షులు నాగం కార్తీక్, ముత్తినేని నరేంద్ర, మల్లవరపు కిషోర్, జిల్లా తెలుగు యువత కార్యదర్శి జోరిగే శ్రీనివాసరావు, నియోజకవర్గ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి సదాశివరావు, నియోజకవర్గ ఉపాధ్యక్షులు షేక్ అలీ, నియోజకవర్గం కార్య నిర్వాహణ కార్యదర్శి చల్లా పుల్లారావు, పట్టణ తెలుగు యువత అధ్యక్షులు ప్రకాశరావు, రాజుపాలెం మండల తెలుగు యువత అధ్యక్షులు మల్లికార్జునరావు, నారాయణ, రామారావు, షేక్ బాషా, ఆదాం రఫీ, మాబు, ఉమర్, శ్రీనివాసరావు, సాంబ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రచారంలో విజయ్ కుమార్



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్

సత్తెనపల్లి పురవీధుల్లో జై భీమ్ రావ్ భారత్ పార్టీ(జెబీపీ) గోడ చిత్రాలను పల్నాడు జిల్లా అధ్యక్షుడు, న్యాయవాది జొన్నలగడ్డ విజయ్ కుమార్ అంటించి ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. స్వయంగా మైదా వండుకొని తానే గోడ చిత్రాలు అంటించుకుంటూ పార్టీ ప్రచారం ముమ్మరంగా కొనసాగించారు. "యువకుడ్ని...విద్యావంతుడ్ని స్థానికుడ్ని.." రానున్న సార్వత్రిక ఎన్నికల్లో నేను, మా పార్టీ తరుపున సత్తెనపల్లి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్నా...ఆదరించాలంటూ విజయ్ కుమార్ ప్రచారం చేశారు.

## జిల్లా ఎస్పీని కలిసిన రూరల్ సీఐ రాంబాబు




సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్

పల్నాడు జిల్లా ఎస్పీ వై. రవిశంకర్ రెడ్డి ని సత్తెనపల్లి రూరల్ సర్కిల్ సిఐ ఎం. రాంబాబు మర్యాదపూర్వకంగా కలసి, పుష్పగుచ్ఛం అందించారు. ఇటీవల జరిగిన సాధారణ బదిలీల్లో భాగంగా ఎం. రాంబాబు పొన్నూరు రూరల్ సర్కిల్ నుండి పల్నాడు జిల్లా సత్తెనపల్లి రూరల్ సర్కిల్ సిఐగా వచ్చారు. ఈ సందర్భంగా ఎస్పీకి రిపోర్టు చేసి పుష్పగుచ్ఛం అందించి మర్యాదపూర్వకంగా కలిశారు. శాంతి భద్రతల పరిరక్షణ కొరకు పాటు పడాలని, విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలని, రోడ్డు ప్రమాదాలపై దృష్టి సారించాలని, ప్రజల రక్షణ-భద్రత కొరకు కృషి చేయాలని, విజిబుల్ పోలీసింగ్ ను పెంచాలని ఈ సందర్భంగా ఎస్పీ సూచించారు.

# చిరుధాన్యాల సాగు పై శిక్షణా కార్యక్రమం

నూజెండ్ల, మేజర్‌న్యూస్




మారుతున్న కాలానికి అనుగుణంగా రైతులు చిరుధాన్యాలు సాగుతో మేలైన దిగుబడులు సాధించవచ్చునని వినుకొండ సహాయ వ్యవసాయ సంచాలకులు బోయపాటి రవిబాబు అన్నారు. మండల కేంద్రమైన నూజెండ్ల రైతు భరోసా కేంద్రం నందు 'చిరుధాన్యాల సాగు మరియు ప్రాముఖ్యత' పై రైతు లకు శిక్షణా కార్యక్రమంను ఏవో సుగుణా బేగం అధ్యక్షతన నిర్వహించారు. ఏడిఏ మాట్లాడుతూ కనీస మద్దతు ధరను జొన్న, మొక్కజొన్న, సజ్జ,రాగి పంటలకు ప్రకటించగా, కొన్ని చిరుధాన్యాలకు రాష్ట్ర ప్రభుత్వం మద్దతు ధర ఇస్తోందని తెలిపారు. ముతకధాన్యాలతో పాటు చిరుధాన్యాలు సాగు చేయడం వలన అటు రైతులకు, ఇటు వినియోగ దారులకు మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్ర మంలో ఏరువాక కేంద్రం, పల్నాడు జిల్లా ప్రధాన శాస్త్రవేత్త మరియు కో-ఆర్డినేటర్ డా?? సిహెచ్ వరప్రసాద్ రావు మాట్లాడుతూ 2023 సంవత్స రాన్ని అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరంగా ప్రకటించిన నేపథ్యంలో ముందస్తు పంటల ప్రణాళికలో భాగంగా జొన్న,మొక్కజొన్న, సజ్జ వంటి ముతక ధాన్యాలతో పాటు కొర్ర,రాగి,వరి గలు, అండు కొర్రలు,సామలు వంటి చిరుధాన్యాలు సాగును రెట్టింపు చేయాలని ఉద్దేశంతో రైతులకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఒక ఎకరం వరికి వాడే నీటితో నాలుగు ఎకరాలు చిరుధాన్యాలు సాగు చేయవచ్చునని ఆయన రైతులకు వివరించారు. తక్కువ వ్యయంతో రైతులకు ఎక్కువ ఆదాయం చిరు ధాన్యాలు సాగుతో సాధ్యమవుతుందని అన్నారు. ఏరువాక కేంద్రం, పల్నాడు జిల్లా సీనియర్ శాస్త్రవేత్త డా?? జి.రమేష్ మాట్లాడుతూ పంటల సరళిలో చిరుధాన్యాలు వలన కలుగు ఉపయోగాలు, ఆధునాతన వంగడాలు, పురుగులు మరియు తెగుళ్ళ యాజమాన్యం గురించి వివరించారు. ఈ పంటలకు కేవలం 8 కిలోల నత్రజని,8 కిలోల భాస్వరాన్ని అందించే ఎరువులు వేస్తే సరిపోతుందని, చీడపీడలు ఎక్కువగా ఆశించవు కనుక పురుగు మందులపై పెట్టే ఖర్చు తగ్గించు కోవచ్చునని తెలిపారు. ఏవో సుగుణా బేగం మాట్లాడుతూ నాఫెడ్ ద్వారా కందులు కొనుగోలు చేపట్టడం జరుగుతుందన్నారు.ఈ-క్రాప్ నమోదు కొరకు రైతులకు 15వ తేదీ వరకు అవకాశం ఉందన్నారు. అనంతరం రైతులకు చిరు ధాన్యాలు సాగు కి సంబంధించిన కర పత్రాలను రైతులకు అందజే శారు. ఈ కార్యక్రమంలో ఏఈవో యల్ ఎలీషా, గ్రామ వ్యవసాయ సహాయకులు జి.మౌనిక, హిమబిందు, కోటేశ్వరరావు రైతులు పాల్గొన్నారు.

# సత్తెనపల్లి పట్టణంలో అనుమానాస్పద రీతిలో వ్యక్తి మృతి

సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్

సత్తెనపల్లి పట్టణంలో అనుమానాస్పద రీతిలో వ్యక్తి శుక్రవారం మృతి చెందారు. మృతుడు పట్టణంలోని రంగా కాలనీకి చెందిన చెన్నం శెట్టి రామకృష్ణ అలియాస్ శ్రీను గా (45) గుర్తించారు. స్థానిక శరభయ్య హైస్కూల్ క్రీడా ప్రాంగణంలో ఈ ఘటన జరిగింది. సంఘటన స్థలానికి పట్టణ సీఐ ప్రభాకర్ రావు తన సిబ్బందితో చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. ఇదిలా ఉండగా రామకృష్ణ మృతి అనుమానాస్పదం కాదని, ఎవరో హత్య చేసి ఉండవచ్చునని బంధువులు ఆరోపిస్తున్నారు.



మృతుని మెడపై బలమైన గాయాలు ఉన్నట్లు చెప్పారు. మృతుడు రామకృష్ణ భార్య ఆదిలక్ష్మి ఆరు సంవత్సరాల క్రితం మరణించిందని, వారికి ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారని బంధువులు చెప్పారు. భార్య మరణానంతరం రామకృష్ణ వివాహేతర సంబంధం పెట్టుకొని ఉంటుండగా, ఇద్దరు ఆడపిల్లలను తన అమ్మమ్మ సుంకర ఈశ్వరమ్మ నందిగం గ్రామంలో ఉంచి పోషిస్తు న్నట్లు తెలిపారు. వీరి పిల్లలు యశస్విని ద్వితీయ ఇంటర్ చదువుతుందని, భాను శ్రీ తొమ్మి దవ తరగతి చదువు తున్నట్లు బంధువులు పేర్కొన్నారు. మృతుని రెండవ అక్క ఆరే పద్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ కేసుకు సంబం ధించి పూర్తి వివరాలు తెలియరావాల్సి ఉందని పోలీసులు తెలిపారు.

# ఈనెల 12న జరిగే అప్రెంటిస్ మేళా ను సద్వినియోగం చేసుకోవాలి

మాచర్ల టౌన్, మేజర్‌న్యూస్

మాచర్ల పట్టణంలోని స్థానిక ఆర్.ఐ.టి.ఐ కళాశాలలో ఈనెల 12న జరగనున్న మెగా అప్రెంటిస్ మేళాను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని, పల్నాడు జిల్లా కన్వీనర్ ఆర్.ఐ.టి.ఐ కళాశాల ప్రిన్సిపాల్ సి.హెచ్.ఎస్.వి ప్రసాద్ బాబు తెలిపారు. శుక్రవారం ప్రసాద్ బాబు మాట్లాడుతూ సంవత్సరం లేదా రెండు సంవత్సరాల పాటు ఏదైనా ఐటిఐ కోర్స్ పూర్తిచేసిన విద్యార్థులు జాబ్ మేళాకు హాజరు కావచ్చునన్నారు. మేళాకు వివిధ రకాల కంపెనీల ప్రముఖులు హాజరు కానున్నారన్నారు. అన్ని ట్రేడులలో శిక్షణ పొందిన విద్యార్థులు జాబ్ మేళాకు హాజరు కావచ్చుని, ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే మేళా కార్యక్రమానికి అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కావాలని ఆయన కోరారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# కారంపూడి ఎంపీపీగా బొమ్మిన సావిత్రి అల్లయ్య బాధ్యతలు స్వీకారణ



కారంపూడి, మేజర్‌న్యూస్

కారంపూడి ఎంపీపీగా బొమ్మిన. సావిత్రి అల్లయ్య శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. కాపు సామజిక వర్గానికి చెందిన బొమ్మిన. సావిత్రి అల్లయ్య మొదటినుంచి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తూ మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి. రామకృష్ణారెడ్డి అయన సోదరుడు వెంకటరామిరెడ్డి లకు అల్లయ్య నమ్మిన బంటులా పనిచేశారు. ఈ నేపథ్యంలోనే నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం కాపులకు ఎంపీపీ పదవి ఇవ్వాలని గత ఎన్నికల సమయంలో పిన్నెల్లి సోదరులు భావించారు. మొదటినుంచి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి విధేయులుగా ఉన్న బొమ్మిన. సావిత్రి అల్లయ్యకు ఈ పదవిని కట్టబెట్టడం జరిగింది. గతంలో జరిగిన మండల పరిషత్ ఎన్నికలలో కారంపూడి మండలంలోని అన్ని ఎంపీటీసీ స్థానాలలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మొదటిసారి రెడ్డి సామజిక వర్గానికి చెందిన మేకల. శారదశ్రీనివాసరెడ్డి కి అధిష్ఠానం అవకాశం ఇవ్వగా ఆమెకు కేటాయించిన రెండు సంవత్సరాలు పూర్తి కావడంతో రెండవ సారి కాపు సామజిక వర్గానికి పార్టీ అధిష్టానం కేటాయించడంతో నాటి ఒప్పందం ప్రకారం ఇప్పటివరకు పనిచేసిన ఎంపీపి మేకల. శారదశ్రీనివాసరెడ్డి సెలవు పెట్టడంతో బొమ్మిన. సావిత్రి అల్లయ్య ఇంచార్జి ఎంపీపీగా శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమనికి మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి. రామకృష్ణారెడ్డి హాజరై ఎంపీటీసీలు వైసీపీ నాయకుల సమక్షంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన బొమ్మిన. సావిత్రి అల్లయ్యను ఎమ్మెల్యే అభినందించారు. అనంతరం బొమ్మిన. సావిత్రి అల్లయ్య ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించడం జరిగింది. తమ మీద నమ్మకంతో ఎంపీపి పదవిని కేటాయించిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి, పిన్నెల్లి సోదరులకు జీవితాంతం రుణపడి ఉంటామని పేదప్రజలకు సేవే లక్ష్యంగా పనిచేసి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, పేదప్రజల సంక్షేమానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామని నూతన ఎంపీపి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ నాయకులు కొంగర. సుబ్రహ్మణ్యం, కొమ్మిరెడ్డి. ఎర్రగురువారెడ్డి, కారంపూడి ఎంపీటీసీ మైనారిటీ నాయకులు షేక్. ఆరిఫ్ తదితర వైసీపీ నాయకులు, కార్యకర్తలు, ఎంపీటీసీలు పాల్గొని నూతన ఎంపీపికి శుభాకాంక్షలు తెలిపారు.

# మహిళల అభ్యున్నతే వైసీపీ లక్ష్యం

- మహిళల ఆర్థిక స్వావలంబనకే ఆసరా
- అభివృద్ధి సంక్షేమమే ప్రభుత్వానికి రెండు కళ్ళు
- జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రి చేయటానికి సహకరించండి
- ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి



**దాచేపల్లి, మేజర్ న్యూస్ :** మహిళల అభ్యున్నతి లక్ష్యంగా వైసిపి ప్రభుత్వం పని చేస్తుందని గురజాల ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని తంగెడ ముత్యాలంపాడు కేసనపల్లి పెదగార్లపాడు లో ఆసరా పథకం చెక్కులను మహిళలకు అందజేశారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాలను కూడా ప్రారంభించారు. ఆసరా సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ సంక్షేమ అభివృద్ధి ప్రభుత్వానికి రెండు కలలాంటిమని వాటిని సమాంతరంగాప్రయాణింప చేస్తామన్నారు. గత పాలనకి నేటి పాలనకి ఎంతో వ్యత్యాసం కనిపిస్తుంది అన్నారు. ఈ విషయంలో మీరే చెప్పాలని.. రానున్న ఎన్నికల్లో మీరే న్యాయ నిర్ణయతలని ఆయన మహిళలను ఉద్దేశించి అన్నారు. ఎవరికి ఏ కష్టం వచ్చినా ప్రభుత్వం పరిష్కరించిందన్నారు. విద్య వైద్య రంగాలకు అత్యధిక ప్రాధాన్యతను ఇచ్చిన ఈ ప్రభుత్వం సంక్షేమ రాజ్యంగా కొనియాడ పడుతుందన్నారు. రానున్న కాలంలో మరింత అభివృద్ధి చేసేందుకు మహిళల సహకారం ఎంతో ఉందన్నారు. అభివృద్ధి సంక్షేమం కోసం వైయస్ జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ విషయంలో మహిళల సహకారం అవసరమన్నారు. రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డిని, ఎమ్మెల్యేగా నన్ను దీవించాలని ఎమ్మెల్యే కోసు మహేష్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమాలలో మండలానికి చెందిన అనేక మంది నాయకులు ఉన్నారు.



## విశ్లేషణాత్మక కథనాలు అందిస్తున్న
# నేటి దినపత్రిక సూర్య

- బడుగుల సంక్షేమం కోసం అక్షర యుద్ధం చేస్తున్న పత్రిక
- నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే కాసు

**మాచవరం, మేజర్ న్యూస్ :** బడుగుల సంక్షేమమే లక్ష్యంగా అక్షర యుద్ధం చేస్తున్న నేటి దినపత్రిక నేటి దినపత్రిక సూర్యకు ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మాచవరం మండలంలో మీరు దినపత్రిక సూర్య 2024 క్యాలెండర్ను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడారు. ప్రతిరోజు సామాజిక కోణంలోనే కాకుండా, రాజకీయ కోణాల్లో కూడా విశ్లేషణాత్మక కథనాలను అందిస్తుందన్నారు. ఆలోచింపజేసే విధంగా కథనాలు ఉంటున్నాయన్నారు. సమాజంలో భిన్న దృక్పదాలు ఉంటాయని, ఆ కోణంలో చెడు ఉన్నట్లయితే నేటి దినపత్రిక సూర్య అక్షర యుద్ధమే చేస్తుందన్నారు. బడుగుల సంక్షేమాన్ని కాంక్షిస్తూ నిరంతర యుద్ధం చేస్తున్న అక్షర సైనికులను జాగృతం చేస్తున్న నేటి దినపత్రిక సూర్య అధినేత నూకారపు సూర్య ప్రకాష్ రావు గారికి ఆయన ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. సమస్యల పట్ల పూర్తి అవగాహనతో ఉన్న జర్నలిస్టులు నిరంతరం పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ నేపథ్యంలో రాజకీయ కోణంలో సైతం చెడు ఉన్నట్లయితే వాటిపై కూడా యుద్ధం సాగించాలన్నారు. రానున్నవి సార్వత్రిక ఎన్నికలని ఓటు విలువను తెలియజేసేందుకు ప్రజలను జాగృతం చేయాలని ఎమ్మెల్యే కాసు ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి శివ యాదవ్, ఎంపీపీ, దార్ల లచ్చిరెడ్డి,వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, సర్పంచ్ మండల పెదరాం కోటయ్య, ఒట్టే రామ్ రెడ్డి, యాడ్ డైరెక్టర్, వీర్లసుబ్బారావు ఎంపీటీసీ శ్రీను,అభిమానులు సూర్య రిపోర్ట్ జక్కుల కృష్ణతదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

# త్వరలో మార్కెట్లోకి "భారత్ రైస్"

**నరసరావుపేట మేజర్ న్యూస్**

ప్రస్తుతం బియ్యం ధరలు ఆకాశన్నంటుతున్నాయి. రిటైల్ మార్కెట్‌లో సన్నబియ్యం రూ. 55 నుంచి 65 వరకు పలుకుతుంది. ఈ నేపథ్యంలోనే కేంద్రం బియ్యం ధరలను నియంత్రించేందుకు చర్యలు ప్రారంభించింది. భారత్ రైస్‌ను కేవలం రూ.29కి విక్రయించేందుకు సన్నాహాలను ప్రారంభించింది. ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఎగుమతులు, బహిరంగ మార్కెట్ అమ్మకాలపై నియంత్రణలు ఉన్నప్పటికీ.. అధికంగా ఉన్న భారీ వినియోగ బియ్యం రకాల రిటైల్ ధరలను తగ్గించేందుకు ప్రణాళిక రూపొందించనుంది. బియ్యం ధరల సమస్య ఆందోళనకరంగానే ఉంది, ఆశాజనక భారత్ రైస్ చౌరవ ధరలను తగ్గించడంలో కొంత ప్రభావం చూపవచ్చని అధికారవర్గాలు తెలిపాయి. రికార్డు స్థాయిలో ఉత్పత్తి, ఎఫ్‌సీఐ వద్ద పుష్కలంగా నిల్వలు, ధాన్యం ఎగుమతులపై పలు పరిమితులు, సుంకాలు విధించినప్పటికీ దేశీయంగా బియ్యం ధరలు భారీగా పెరిగాయి.ప్రస్తుతం, ప్రభుత్వం భారత్ దాల్ కేజీ రూ. 60, భారత్ ఆటా (పిండి) కేజీ రూ.27.5 గా సబ్సిడీ ధరలకు విక్రయిస్తోంది. అయితే, భారత్ రైస్ కింద కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వద్ద దాదాపు 0.45 ఎంటి నాన్-ఫోర్టిఫైడ్ రైస్ స్టాక్‌ను రైతుల సహకార సంస్థ నాఫెడ్, నేషనల్ కోఆపరేటివ్ కన్స్యూమర్స్ ఫెడరేషన్, కేంద్రీయ భాండార్స్ వంటి ఏజెన్సీల ద్వారా రిటైల్ విక్రయాల కోసం మొదటగా అందించనున్నట్లు సమాచారం . అయితే ఇప్పటికే జాతీయ ఆహార భద్రత చట్టం క్రింద పేద కుటుంబాలకు ఉచితంగా అందించే రేషన్ బియ్యంలో ప్రతి వంద కేజీలకు ఒక కేజీ ఫార్టిఫైడ్ రైస్ కలుపుతున్నారు. సామాన్య ప్రజలకు పోషకాహారాన్ని అందించే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టింది. అయితే ఈ బియ్యం నీళ్లలో తేలటం వల్ల ఆస్తికు రైస్ అనే అపోహలు సమాజంలో ఉన్నాయి. ఊహలు వేదండి అని పౌరసరఫరాల శాఖ ఎంత చెప్పినా పేద ప్రజలు ఈ రైస్ ని వినియోగించటానికి ఇష్టపడట్లేదు. పల్నాడు జిల్లాలో 1,87,605 రేషన్ కార్డుదారులకు 2,600 మెట్రిక్ టన్నుల రేషన్ బియ్యం సరఫరా చేస్తున్నారు. అయితే ఈ రైస్ ను వినియోగదారులు వినియోగించకపోవడం వల్ల బ్లాక్ మార్కెట్ కి తరలిస్తున్నారు.

**కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా భారత్ రైసు పేరుతో రూ. 29 లకే కిలో బియ్యం పంపిణీ చేయాలని నిర్ణయించింది. పార్లమెంట్‌లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మధ్యంతర బడ్జెట్‌ను ప్రవేశ పెట్టారు. అయితే, ఇది పూర్తి బడ్జెట్ కాదు. ఇందులో భారత్ రైస్ పేరుతో సబ్సిడీ ధాన్యాన్ని రిటైల్ అవుట్‌లెట్ల ద్వారా విక్రయించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలుస్తోంది. అయితే ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ద్వారా ఫార్టీ ఫైడ్ రైసుని ఉచితంగా పంపిణీ చేస్తుంది. ఈ ఫోర్ట్ ఫైడ్ రైసు ప్లాస్టిక్ రైస్ అనే అపోహలు దేశవ్యాప్తంగా ఉన్నాయి.**

- కిలో రూ.29
- ఫోర్టిఫైడ్ రైసేన..?
- విధివిధానాలపై ఇంకా క్లారిటీ రాలేదన్న పల్నాడు జిల్లా అధికారులు

**-ఫోర్టిఫైడ్ రైస్ అంటే**

ఫోర్టిఫైడ్ రైస్ అంటే బలవర్ధక బియ్యం. కేంద్ర ఆహార, ప్రజాపంపిణీ వ్యవహారాల శాఖ ఇటీవల ఫోర్టిఫైడ్ రైస్ కెర్నెల్స్(ఎఫ్ఆర్కే) పై యూనిఫామ్ మార్గదర్శకాలు జారీచేసింది. గ్రేడ్ ఏ, కామన్ గ్రేడ్ బియ్యంలో 1 శాతం మేర ఈ ఎఫ్ఆర్కే కలపాలని నిర్దేశించింది. కేంద్ర ప్రభుత్వం బియ్యం, జొన్నలు, సజ్జలు, మొక్క జొన్న, రాగి ధాన్యంలో ఫోర్టిఫైడ్ రైస్ కెర్నెల్స్ (ఎఫ్ఆర్కే) కలపాలని నిర్ణయించింది. ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా సరఫరా బియ్యం, ఇతర సంక్షేమ పథకాల ద్వారా కేంద్రం పంపిణీ చేసే బియ్యంలో వీటిని కలపాలని నిర్ణయించింది. ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ 2020-21 నుంచే ఇది అమల్లో ఉంది. పోషక విలువలు పెంచేందుకు కృత్రిమ విటమిన్లు, సప్లిమెంట్లు కలపడాన్నే ఫోర్టిఫైడ్ అంటారు. అంటే ఆహారాన్ని బలవర్ధకం చేయడమే ఫోర్టిఫైడ్‌గా పరిగణిస్తారు. బియ్యం, ఇతర ఆహార ధాన్యాలలో ఫోర్టిఫైడ్ రైస్ కెర్నెల్స్ కలిపి సరఫరా చేయడం ద్వారా పోషకాహార లోపాన్ని నివారించవచ్చని కేంద్రం భావిస్తోంది.

**-ఫోర్టిఫైడ్ రైస్ ఎలా తయారు చేస్తారంటే**

బియ్యాన్ని పిండిగా మార్చి దానికి ఐరన్, జింక్, ఫోలిక్ యాసిడ్, విటమిన్ బి-12 వంటి విటమిన్లు, పోషకాలను కలిపి అనంతరం ఆ పిండిని బియ్యం పోలికతో కెర్నెల్స్‌గా మార్చుతారు. ఇలా తయారు చేసే పరిశ్రమలు దేశవ్యాప్తంగా ప్రస్తుతం కొన్ని మాత్రమే ఉన్నాయి. ఆయా పరిశ్రమల నుంచి మిల్లర్లకు కేంద్రం ఈ ఫోర్టిఫైడ్ రైస్ కెర్నెల్స్ సరఫరా చేస్తుంది. ప్రతి క్వింటాలు బియ్యానికి 1 కిలో ఫోర్టిఫైడ్ రైస్ కెర్నెల్స్ కలుపుతున్నారు. సహజ సిద్ధమైన ఆహారంలో కెమికల్ రైస్ ని తయారు చేసి కలపటం వల్ల ఉపయోగాలకంటే అపోహలే ఎక్కువగా ఉన్నాయి.

## ఇష్టంతో ఆడితేనే విజయం

(మొదటి పేజీ తరువాయి)

బాటలు వేసేందుకు ఉపయోగకరంగా ఉంటాయ న్నారు. ముందుగా గ్రామంలోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి బ్రహ్మంగారి గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ర్యాలీగా చిన్నారులతో పాఠశాలకు చేరుకున్న ఆమె తమ కుటుంబ సభ్యులతో కలిసి కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. తన భర్త అడుగుజాడల్లో నడుస్తూ వివాహమైన అనంతరం హాకిని కొనసాగిస్తున్నానని అందుకు సహకరిస్తున్న తన కుటుంబ సభ్యులకు రుణపడి ఉంటా అన్నారు కార్యక్రమంలో కుటుంబ సభ్యులు పాఠశాల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.




# జగన్నినాదంలో.. జయహో బీసీ

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యమంత్రి ఎన్‌టి రామారావు బీసీలకు ప్రాధాన్యత కల్పించారు. వారిలో రాజకీయ చైతన్యం తీసుకొచ్చారు. బీసీలపై పేటెంట్ హక్కు టిడిపిదే అన్న విధంగా మారిన నేపథ్యంలో అనేక అంశాలపై బీసీలు టిడిపికి వెన్ను దన్నుగా ఉన్నఆరు. కేవలం సాంస్థ్థనిక సంస్థలలో మాత్రమే రాజకీయ ప్రాధాన్యత కల్పిస్తున్న నేపథ్యంలో వారు చట్ట సభలకు దూరంగా ఉన్నఆరు. ఎస్సీ, ఎస్సీలకు ఇచ్చుఇన విధంగా ప్రత్యేక కేటగిరితో బీలకు చట్ట సభలకు వెళ్ళేందు అవకాశం లేక పోవడంతో వీరిని చట్ట సభలకు దూరంగా ఉంచారన్న భావన వ్యక్తమవుతోంది.ఈ నేపథ్యంలో వైసిపి ఆవిర్భావం తరువాత బీసీలకు చట్టసభలకు వెళ్ళేందుకు వైసిపి అధినేత బీసీలకు చట్ట సభలకే కాకుండా మంత్రి వర్గంలో కూడా సరైన ప్రాధాన్యత ఇస్తున్నట్లుగా భావిస్తున్నారు. గతంలో ఉన్న దాని కంటే మెరుగుగా వారికి రాజకీయ ప్రధాన్యల కల్పించడంతో పాటుగా కార్పోరేషన్లు ఏర్పాటు చేయడం జరిగింది.అదే విధంగా 2019 ఎన్నికల్లో అనేక మందికి రాజకీయ ప్రాధాన్యత కల్పించే విధంగా వారికి ఎమ్మెల్యేలు, ఎంపి స్థానాల్లో కూడా అవకాశం లభింపజేశారు.అంతేకాకుండా ఎమ్మెల్సీ, రాజ్యసభలలో కూడా బీసీలకు ప్రాధాన్యత నివ్వడంతో జగనిన్నాదంలో జయహెూ బీసీ అన్నట్లుగా మారింది.ఇదిలావుండగా, రానున్న 2024 ఎన్నికల్లో సైతం ఇదే నినాదంతో ముందుకు వెళ్ళాని భావిస్తున్న వైఎస్ జగన్మోహనరెడ్డికి తోడు నిలవాలని బీసీ సంఘాలు అభిప్రాయ పడుతున్నట్లు సమాచారం.ఎవరైతే బీసీలకు రాజకీయ ప్రధాన్యత కల్పించి సీటు ఇస్తారో అది ఏ పార్టీ అయిన బీసి అభ్యరుఎధలను గెలిపించుకోవాలని నిర్ణయించు కున్నట్లు తెలుస్తోంది.

**75 ఏళ్ళ చరిత్రను తిరగ రాస్తాం:**

నర్సరావుపేట నియోజకవర్గం ఆవిర్భావం నుంచి నేటి వరకు ఏ పార్టీ పార్లమెంట్ స్థాయిలో సీటు ఇవ్వలేదని ఇప్పుడు వైసిపి బీసీ అభ్యర్ధిని రంగంలోకి దించిన నేపథ్యంలో బీసీలో అన్నీ సామాజిక వర్గాలు బీసీని గెలుపించుకుని చరిత్రను తిరగరాయాలన్న భావనతో పనిచేయాలని తీర్మానించుకున్నట్లు సమాచారం అందులోంది. ఓసీల కూడా ఇప్పటి వరకు తమకు మద్దతు ఇచ్చిన బీసీలకు ఈ సారి చేయిందించాలనిభావిస్తున్నారు.

**భౌవిష్యత్తు రాజకీయం బీసీలదే :**

భౌవిష్యత్తు రాజకీయాలు బీసీలదేనని దానిక నుణంగా అన్నీ పార్టీలు ప్రాధాన్యత నివ్వాల్సిందేని భావిస్తున్నారు. ఇందులో భాగంగా 2024 నుంచే తమ ప్రభావం చూపించాలని బీసీలు నిర్ణయించు కున్నట్లు తెలుస్తోంది. 2024 ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఫ్రధాన పార్టీలు అందుకు అనుగుణంగా బీసీలకు ఎన్ని సీట్లు ఇ్వనున్నాయో పరిశీలించి అప్పుడు ఎవరికి మద్దతు ఇవ్వాలో నిర్ణయించుకోవాలని భావిస్తున్నారు.ఉమ్మడి గుంటూరు జిల్లాను ప్రామాణికంగా తీసుకుని ప్రస్తుతం వైసిపి బీసీ యాదవ సామాజిక వర్గానికి చెందిన మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్‌ను నర్సరావుపేట పార్లీమెంట్ అభ్యర్ధిగా ఎంపిక చేసింది. ఈ ఎంపికను బీసీలు స్వాగతించడమే కాకుండా ఓసీలలో అనేక మంది కూడా స్వాగతిస్తున్నారు. పల్నుఆడు జిల్లాలోని ఎమ్మెల్యేలు సైతం అనిల్ కుమార్ యాదవ్ ను ఎంపి అభ్యర్థిగా ఎంపిక చేయడం పట్ల ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. అనిల్ కుమార్ యాదవ్‌ను గెలిపించి ఆయన విజయాన్ని ముఖ్యమంత్రికి కానుకగా ఇస్తామని పేర్కొంటున్నారు.

## డాబా హోటల్ లో సెబ్ అధికారులు తనిఖీలు

◆1,15,000/- విలువైన గోవా మద్యం సీసాలు స్వాధీనం

◆గోకనకొండకు చెందిన ఒక వ్యక్తి అరెస్టు, ద్విచక్ర వాహనం స్వాధీనం



వినుకొండ, మేజర్‌న్యూస్

మండలం చీకటిగలపాలెం వద్ద ప్రియాంక డాబా హోటల్ లో ఒక వ్యక్తి ని అదుపులోకి తీసుకొని అతని వద్ద 15 బాక్సులు గోవా మద్యం సీసాలను సెబ్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. కార్యక్రమంలో నరసరావుపేట సెబ్ సూపరింటెండెంట్ ఖాజా మొహిద్దీన్, సెబ్ ఎఈఎస్, దుర్గా ప్రసాద్, సిఐ అబ్దుల్ జలీల్, ఎస్ఐ నగేష్ లు పాల్గొన్నారు.

## ఆదివారం జరుగునున్న ముస్లిం ఆత్మీయ సమావేశం విజయవంతం చేయాలని పిలుపు



వినుకొండ, మేజర్‌న్యూస్

ముస్లిం చైతన్య పోరాట సమితి ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక జాషువా కళా ప్రాంగణంలో జరుగునున్న ముస్లిం ఆత్మీయ సమావేశం విజయవంతం చేయాలని పిలుపునిచ్చిన సంఘ నాయకులు, కలాముద్దీన్, మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా,జమాయత్ అతీతంగా,ముస్లిం సోదరులు వందలాదిగా విచ్చేసి కార్యక్రమం జయప్రదం చేయాలని కోరారు..,ముస్లిం సమాజం ఐక్యత కోసమే తాము ఈ కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నామని ఒక ప్రకటనలో తెలిపారు.విద్యాపరంగా, సామాజిక పరంగా, ఆర్థికపరంగా, రాజకీయంగా వెనకపాటు తనానికి గురవుతున్న ముస్లిం సమాజాన్ని ఉద్దేశించి ముఖ్య ప్రసంగీకులు, అతిథులు ప్రసంగం ఉంటుంది అని, తెలిపారు. సభను ఉద్దేశించి కొన్ని కీలకమైన విషయాలు,గత చరిత్రలో ముస్లిం ల స్థితిగతులు ప్రస్తుత పరిస్థితి పై ముస్లిం సమాజాన్ని చైతన్య పరిచేందుకు ఏర్పాటు చేశామని తెలిపారు,అదేవిధంగా రానున్న రోజుల్లో ముస్లిం సమాజం పై జరుగుతున్న విష ప్రచారాన్ని ఎప్పటికప్పుడు తిప్పికొట్టేందుకు ప్రతి ఒక్కరూ సిద్ధం కావాలి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపకులు బాజీద్,అధ్యక్షులు కలాముద్దీన్, వలీవుల్లా, అయాజ్,బాషా, న్యామత్,తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణవేణి మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో క్యాంపస్ డ్రైవ్



నరసరావుపేట, మేజర్‌న్యూస్

స్థానిక కేసనపల్లిలో గల కృష్ణవేణి మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో ఆల్ సెక్ టెక్నాలజీస్ అనే సంస్థ క్యాంపస్ డ్రైవ్ నిర్వహించారు తని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ రామారావు శుక్రవారం తెలిపారు. అందులో భాగంగా నాలుగో సంవత్సరం చదువుతున్న కంప్యూటర్ సైన్స్ కి చెందిన విద్యార్థులు సుమారు 35 మందికి పైగా ఎంపిక అయ్యారు అని కళాశాల డైరెక్టర్ దరువూరి శ్రావ్య తెలిపారు. ఈ ఎంపిక గ్రూప్ డిస్కషన్ మరియు పర్సనల్ ఇంటర్వ్యూల ద్వారా ఎంపిక చేయబడ్డారు అని మరియు వీరికి వార్షిక వేతనం 2.2 లక్షలు ఇవ్వబడును అని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సాదినేని రామారావు తెలిపారు. ఈ క్యాంపస్ డ్రైవ్ లోఎంపికైన విద్యార్థులను కళాశాల చైర్మన్ మేదరమెట్ల రామ శేషగిరి రావు మరియు ప్లేస్మెంట్ ఆఫీసర్ జె రవిశంకర్ మరియు విభాగాధిపతులు అభినందించారు.

# బైకును దగ్ధం చేసిన గుర్తు తెలియని దుండగులు



మాచర్ల, మేజర్‌న్యూస్

మాచర్ల మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో నివాసముండే పాదం రాంబాబుకు చెందిన హోండా సిబిజెడ్ ద్విచక్ర వాహనాన్ని రోజు లాగానే తన ఇంటి ముందు నిలుపుదల చేశారు. నిలుపుదల చేసిన బైకును గుర్తు తెలియని దుండగులు గురువారం అర్ధరాత్రి దగ్ధం చేయడంతో ద్విచక్ర వాహనం పూర్తిగా కాలిపోయింది. కాలిపోయిన ద్విచక్ర వాహనాన్ని పోలీసులు పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇదిలా ఉండగా బైక్ ను దగ్ధం చేసింది మీరంటే మీరని అధికార, ప్రతిపక్ష పార్టీలు ఒకరి పై ఒకరు ఆరోపణలు చేసుకున్నాయి. శుక్రవారం తెలుగుదేశం పార్టీ మాచర్ల మండల అధ్యక్షుడు నేరేటి వీరస్వామి యాదవ్ కొత్తపల్లి గ్రామానికి వెళ్లి దగ్ధమైన బైకును పరిశీలించి మాట్లాడుతూ గురువారం కొత్తపల్లి గ్రామంలో తెలుగుదేశం, జనసేన పార్టీల ఆత్మీయ సమావేశం జరిగిందని, ఆత్మీయ సమావేశంలో గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జూలకంటి బ్రహ్మారెడ్డికి బ్రహ్మరథం పట్టారని, ఇది జీర్ణించుకోలేని అధికార పార్టీ వారే, తెలుగుదేశం పార్టీకి చెందిన పాదం రాంబాబు ద్విచక్ర వాహనాన్ని దగ్ధం చేశారని ఆరోపించారు. రానున్న ఎన్నికల్లో ఓటమి తప్పదనే అధికార పార్టీ ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతుందని అన్నారు. ప్రజలు అన్ని గమనిస్తూనే ఉన్నారని రాబోవు ఎన్నికల్లో ప్రజలే తమ ఓటుతో అధికార పార్టీకి గుణపాఠం చెప్తారని అన్నారు. వైసిపి నాయకులు మాట్లాడుతూ వైసీపీ మండల నాయకులు బూడిద శ్రీనివాసరావు, కొత్తపల్లి సర్పంచ్ ఒరుగంటి జయప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ వారు ప్రజలలో సానుభూతి పొందేందుకు తమ కార్యకర్త బైకును తామే తగలుపెట్టి అధికార పార్టీ పై బురదజల్లే కార్యక్రమానికి తెరతీసారని అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో గ్రామంలో పార్టీలు, కుల, మతాలకు అతీతంగా సంక్షేమం అందిస్తున్నామని తెలియజేశారు. సంక్షేమం పొందిన ప్రజలు అధికార పార్టీ వైపే ఉన్నారని భావించిన తెలుగుదేశం పార్టీ రానున్న ఎన్నికల్లో ఎలాగూ గెలవలేమని ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని, తెలుగుదేశం పార్టీకి బుద్ధి చెప్పడానికి ప్రజలు మరోసారి సిద్ధంగా ఉన్నారని అన్నారు.

# వైభవంగా కానుకమాత తిరునాళ్ల ఉత్సవం





రెంటచింతల, మేజర్‌న్యూస్

మండల కేంద్రమైన రెంటచింతలలో కానుకమాత తిరునాళ్ల ఉత్సవాన్ని భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. ఉత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక కానుక మాత దేవాలయంలో నల్గొండ మేత్రాసనం పీఠాధిపతి గోవిందు జోజి ఆధ్వర్యంలో ప్రత్యేక దివ్యబలి పూజ,ఆరాధన కార్యక్రమాలు జరిగాయి. కుల మతాలకు అతీతంగా వివిధ వర్గాల ప్రజలు ఆలయంలో కానుకమాతను దర్శించుకుని కొవ్వొత్తులు వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు. స్థానిక రేగులుమాన్యం కు చెందిన మురళి కోలాట సమాజం చేసిన కోలాటం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సాయంత్రం వేళ గ్రామంలోని పలు ప్రాంతాల నుంచి కుటుంబీకులు బ్యాండ్ మేళ వాయిద్యాల నడుమ ఊరేగింపుగా ఆలయానికి వచ్చి కానుకమాతకు కొవ్వొత్తులు వెలిగించి భక్తిప్రపత్తులు చాటుకున్నారు. కానుక మాతను దర్శించి ఆశీస్సులు తీసుకున్న ప్రముఖులలో నియోజకవర్గ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, తెదేపా నియోజకవర్గ ఇన్చార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి తదితరులు ఉన్నారు.

## చేతుల పరిశుభ్రత పాటించాలి: విద్యాశాఖ అధికారి అల్లి సురేష్



మాచర్ల, మేజర్‌న్యూస్

మాచర్ల మండల పరిధిలోని రాయవరం గ్రామం ప్రాథమిక పాఠశాలలో వాటర్ ఎయిడ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్మించిన హ్యాండ్ వాష్ స్టేషన్ ను మండల విద్యాధికారి అల్లి సురేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు చేతుల పరిశుభ్రత పాటించాలని, చేతుల పరిశుభ్రత వలన కలిగే లాభాలను వివరించారు. వాటర్ ఎయిర్ ఇండియా ఇలాంటి నిర్మాణాలను అన్ని పాఠశాలల్లో నిర్మించాలని కోరారు. అనంతరం బ్లాక్ కోఆర్డినేటర్ మాడెబోయిన గురుప్రసాద్ మాట్లాడుతూ గ్రామంలో వాటర్ సెక్యూరిటీ బడ్జెట్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఇది మార్చి వరకు జరుగుతుంది అని తెలిపారు. మూడు భూగర్భ జలమట్టాలు పెరిగే నిర్మాణాలు, రెండు వాన నీటిని వాడుకునే నిర్మాణాలు, SC కాలనీ లో 81కుటుంబాలకు నీరు అందిస్తున్నాం అని తెలిపారు. అనంతరం జిల్లా స్థాయి లో ఉత్తమ విద్యాశాఖ అధికారిగా అవార్డు తీసుకున్న అల్లి సురేష్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్ర మం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాత్యా నాయక్, వాటర్ ఎయిడ్ సిబ్బంది రాజశ్రీ, రవి వర్మ, లక్ష్మణ రావు, వెంకట రెడ్డి, గ్రామ పెద్దలు చిలమకూరి వెంకటేశ్వర్లురెడ్డి, ఎంపీటీసీ మట్టా వెంకటేశ్వర్లు, సర్పంచ్ పినపాటి సుందర లీలా, ప్రవీణ్, మాజీ సర్పంచ్ ముత్తయ్య, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# చెవిలో పూలతో వినూత్నంగా నిరసన



నరసరావుపేట, మేజర్‌న్యూస్

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మెగా డీఎస్సీ పేరుతో మోసం చేశారంటూ టిడిపి ఆధ్వర్యంలో పల్నాడు జిల్లా నరసరావుపేట గడియార స్తంభం వద్ద డాక్టర్ అంబేద్కర్ విగ్రహం వద్ద శుక్రవారం చెవులో పూలతో వినూత్నంగా నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పల్నాడు జిల్లా టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు కూరపాటి హనుమంతరావు మాట్లాడుతూ నాలుగున్నర ఏళ్లుగా యువతను మోసం చేసిన మళ్ళీ నేడు డీఎస్సీ పేరుతో మరో మోసానికి జగన్ రెడ్డి సిద్ధం అయ్యాడు అని మండి పడ్డారు. తెలుగు యువతరాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి పొనుగోటిశ్రీనివాసరావుమాట్లాడుతూ నన్ను ముఖ్యమంత్రి నీ చేస్తే కాళీగా ఉన్న 23,000 టీచర్ పోస్టులు భర్తీ చేస్తా అని చెప్పి నేడు ఎన్నికల రెండు నెలలు ఉన్న సమయంలో కంటి తడుపు పోస్టు విడుదల చేసి యువతను మళ్ళీ మోసం చేస్తున్న జగన్ సైకో రెడ్డిని యువత నమ్మే పరిస్థితి లో లేరు అని చెప్పారు. రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి షేక్ రఫీ మాట్లాడుతూ ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తా అని మోసపు హామీలు ఇచ్చి ముఖ్యమంత్రి అయిన జగన్ రెడ్డిని గద్దె దింపడానికి యువత సిద్ధంగా ఉన్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు శాఖమూరి మారుతి పల్నాడు జిల్లా తెలుగు యువత అధ్యక్షులు కుమ్మెత కోటిరెడ్డి టీఎన్ఎస్ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు ఏనుగంటి భార్గవ్ సాయి నరసరావుపేట పట్టణ తెలుగు యువత అధ్యక్షులు షేక్ నాగూర్ నరసరావుపేట నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి గంగిరెడ్డి శ్రీనివాసరెడ్డి టీఎన్ఎస్ఎఫ్ పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు ముచ్చు వీరయ్య పటాన్ అబ్దుల్లా బాలాజీ, కోటి,మణికంఠ, శివ కృష్ణ, పాల్గొన్నారు.

# రైతులకు నిరంతర విద్యుత్ ఇవ్వడమే లక్ష్యం





మాచవరం, మేజర్‌న్యూస్

రైతుల సంక్షేమం కోసం నిరంతరం పాటు పడతామని గురజాల ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి అన్నారు. మాచవరం మండలంలోని చివరి గ్రామాలకు తాగునీరు అందించాలన్న లక్ష్యంతో అందరికీ నాణ్యమైన విద్యుత్తును అందించేందుకు విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే కాసు అన్నారు. శుక్రవారం మాచవరం మండలంలో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. గడపగడప కార్యక్రమంలో భాగంగా కానీ ఈ ప్రాంతంలో పర్యటించినప్పుడు మాకు నాణ్యమైన విద్యుత్తును కల్పించాలని, తాగునీరు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, సాగునీరు అందక పంటలు ఎండిపోతున్నాయని తన దృష్టికి తీసుకువచ్చారన్నారు. దీనిని గమనంలో ఉంచుకొని మండలంలోని వేమవరం, రేగులగడ్డ, వెల్లంపల్లి గ్రామాల పరిధిలో సబ్‌స్టేషన్ ఏర్పాటు చేయాలని నిర్ణయించుకున్నామన్నారు.

**ఇచ్చిన మాట నిలబెట్టుకున్నా**

**రైతుల అభ్యున్నతి కోసం పాటుపడే ప్రభుత్వం ఇది**

**సబ్‌స్టేషన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే కాసు**

ఇందులో భాగంగా 33కెవి విద్యుత్ సబ్‌స్టేషన్ మంజూరు కావడం త్వరలోనే పనులు పూర్తయి ఈరోజు ప్రారంభం కావటం సంతోషకర మన్నారు. ఇకనుంచి వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లతో పాటుగా, గ్రామాల్లో మంచినీటి సౌకర్యం కోసం ఇంటింటికి కుళాయిలు ఇచ్చే విధంగా కృషి చేస్తున్నామన్నారు. భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు గ్రామాల్లో చేపడతామన్నారు. తంగడ ఏరియాలో ఒక సబ్ స్టేషన్, రేగులగడ్డ చెన్నై పాలెంలో ఒక సబ్ స్టేషన్ కోరారు. ఈరోజు మనం ఆసబ్‌స్టేషన్‌ను ఓపెనింగ్ చేయించుకోవటం ఆనందకరమైన విషయం అన్నారు. ముఖ్యంగా దాచేపల్లి మండలం, మాచవరం మండలం లో సమస్యలు అధికమించి సబ్ స్టేషన్లు ఈరోజు ఓపెనింగ్ చేసుకున్నాం, గతంలో ఈ రెండు మండలాలకు మాటిచ్చినట్టు రూ.175కోట్లతో లిఫ్ట్ ఇరిగేషన్ పథకం కూడా జగన్మోహన్‌రెడ్డి శాంక్షన్ చేయబోతు న్నారన్నారు. లిఫ్ట్ ఇరిగేషన్‌కు కావలసింది. అన్ని క్లియరెన్స్ వచ్చేసినవి ఇక కేవలం ఆర్థిక శాంక్షన్‌ని జగన్మోహన్ రెడ్డి ఎప్పుడైతే గురజాల నియోజకవర్గానికి వస్తారో ఆ రోజు ప్రకటిస్తారు. లిఫ్ట్ ఇరిగేషన్ కూడా పూర్తి చేస్తే చిట్టచివరి ఊర్లు బ్రహ్మాండంగా కృష్ణానది నీళ్లు వాడుకోవడం జరుగుతుంది. ఇంకా ఈ ఏరియాలో కొత్త సబ్ స్టేషన్లు పిడుగురాళ్ల, తుమ్మలచెరువు, అంబాపురం, దమ్మాలపాడులో కొత్త సబ్‌స్టేషన్లు శాంక్షన్ అవుతాయి అప్పుడు నాణ్యమైన విద్యుత్తు నిరాటంకంగా ఉపయోగించుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పలువురు నాయకులు పాల్గొన్నారు

## నేషనల్ స్కేటింగ్‌లో బంగారు పతకం సాధించిన వికాస్ విద్యార్థి



వినుకొండ మేజర్‌న్యూస్:

స్థానిక మార్కాపురం రోడ్డులోని వికాస్ స్కూల్ 7వ తరగతి విద్యార్థి నల్లం భాను గణేష్ జనవరి 29న సిమ్లాలో 15 ఆమెచూర్ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్ షిప్ వారి ఆధ్వర్యంలో అండర్ 14 విభాగంలో జరిగిన 1000 మీటర్ల స్కేటింగ్ కాంపిటీషన్లో బంగారు పతకం, 400 మీటర్ల స్కేటింగ్ కాంపిటీషన్లో వెండి పతకాలను గెలుచుకున్నాడు. ఈసందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసినటువంటి అభినందన సభలో గెలుపొందిన విద్యార్థి భాను గణేష్ ను పాఠశాల కరస్పాండెంట్ లింగా మార్కండేయులు, కోచ్ హరీష్ నందన్ చేతుల మీదుగా దుస్సాలువాతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ మార్కండేయులు మాట్లాడుతూ క్రీడాకారుడు భాను గణేష్ భవిష్యత్తులో తన ప్రతిభతో మరిన్ని పోటీలలో పాల్గొని విజయం సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థి తల్లిదండ్రులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## జాతీయ క్రీడాకారుడికి ఆర్థిక సాయం



వినుకొండ మేజర్‌న్యూస్:

పట్టణానికి చెందిన నిరుపేద జాతీయ క్రీడాకారుడు షేక్ అబ్దుల్లా కు కొత్తపేటలోని కృష్ణవేణి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ యోగి 10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. శుక్రవారం కళాశాలలో ఏర్పాటు చేసినటువంటి కార్యక్రమంలో షేక్ అబ్దుల్లా కు నగదు అందజేశారు. వారు మాట్లాడుతూ ఒలంపిక్ కోచ్ ఆమ్లేష్ కుమార్ వద్ద శిక్షణ తీసుకుంటున్న నేపథ్యంలో ఖర్చుతో కూడిన వ్యవహారం కాబట్టి నా వంతుగా ఆర్థిక సహాయం అందజేస్తున్నారని అన్నారు. మరింత మంది దాతలు ముందుకు వచ్చి జాతీయ క్రీడాకారుడికి వెన్నుదన్నుగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## 20వ వార్డులో తెదేపా కార్యాలయం ప్రారంభం



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్

చిలకలూరిపేట 20వ వార్డులో శుక్రవారం తెదేపా కార్యాలయాన్ని ప్రారంభించారు. మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు సమక్షంలో ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు పఠాన్ సమద్ ఖాన్ రిబ్బన్ కట్ చేసి కార్యాలయాన్ని ప్రారంభించారు. స్థానిక పార్టీ నాయకులు, కార్య కర్తలకు అందుబాటులో ఉండేం దుకు ఇటీవల తెదేపాలో చేరిన కౌస్తుభ సోషల్ అండ్ కల్చరల్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు గోమాత నవీన్ నాయుడు ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ తెదేపా హయాంలో జరిగిన అభివృద్ధిని స్థానిక ప్రజలకు వివరించి, వారికి అవగాహన కల్పించాలన్నారు. వచ్చే ఎన్నికల్లో తెదేపాని అధికారంలోకి తేవడానికి అంకితభావంతో పనిచేయాలని ప్రత్తిపాటి పిలుపునిచ్చారు.

## నవతరం పార్టీ 2024 ఎన్నికల మేనిఫెస్టో

**"పీపుల్స్ మేనిఫెస్టో"గా రూపొందించాం - నవతరంపార్టీ జాతీయఅధ్యక్షుడు రావు సుబ్రహ్మణ్యం**



చిలకలూరిపేట, మేజర్ న్యూస్:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన అన్నీ ప్రజాఉపయోగ కరమైన అంశాలను మేనిఫెస్టోలో పొందు పరచామని తెలిపారు. వైస్సార్ కాంగ్రెస్ పార్టీ,తెలుగుదేశం పార్టీ, బీజేపీ, కాంగ్రెస్ పార్టీల మేనిఫెస్టోలకంటే నవతరం పార్టీ మేనిఫెస్టో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని తయారుచేసి ప్రజల్లోకి వెళ్లి నవతరంపార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేస్తామన్నారు. చిలకలూరిపేట నవతరంపార్టీ కార్యాలయంలో సమావేశంలో పీపుల్స్ మేనిఫెస్టో రావుసుబ్ర హ్మణ్యం విడుదల చేశారు. నవతరంపార్టీ నేతలు అభ్యర్థు లు ప్రజల్లో విస్తృతంగా పర్యటించి మేనిఫెస్టోలో అంశాలపై అవగాహన కల్పించాలన్నారు. మేనిఫెస్టో విడుదల కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షురాలు పోకూరి కవిత,బాపట్ల జిల్లా అధ్యక్షుడు నలమాల తిరుపతి రావు, గుంటూరు రావు ,గుంటూరు జిల్లా అధ్యక్షుడు వెల్లాల సాయి సుబ్రహ్మణ్యం, గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ రజాక్,అద్దంకి నియోజకవర్గ అధ్యక్షుడు చెరుకూరి సుబ్బా రావు, పర్చూరు నియోజకవర్గ అధ్యక్షుడు గోనుగుంట్ల వెంకట సుబ్బారావు, పర్చూరు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి సిద్ధి ఆత్మ లింగాచారి, చీరాల నియోజకవర్గ అధ్యక్షుడు కొమర గిరి దుర్గారావు, మార్టూరు మండలం అధ్యక్షుడు ఆమటి పుల్లారావు, చిలకలూరిపేట పట్టణ అధ్యక్షురాలు షేక్ షమ్మీ, బాపట్ల నియోజకవర్గ అధ్యక్షుడు షేక్ కరీమ్, నవతరంపార్టీ నేతలు గుండాబత్తిన సుశీల, మలతోటి శేఖర్, గుంటూరు శ్రీనివాసరావు, దారా అనిల్, దారాసు రేష్, గుంటూరు హనుమంతరావు, గుంటూరు శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

## నేను సిద్ధం! : ఎమ్మెల్యే కాసు

పిడుగురాళ్ల టౌన్, మేజర్ న్యూస్

నరసరావుపేట పార్లమెంట్ సభ్యులుగా అనిల్ కుమార్ యాదవ్ ని గెలిపించడానికి నేను సిద్ధం! మరి మీరు సిద్ధమా అన్నారు గురజాల ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి, 25 సంవత్సరాల నుండి నరసరావుపేట పార్లమెంట్ కి కేవలం వ్యాపారవేత్తలు, లక్షల కోట్లు ఉన్న వాళ్ళే పార్లమెంటు సభ్యులు అవుతున్నారు. ఈరోజు ఒక సామాన్యుడు బీసీ వర్గానికి చెందిన అనిల్ కుమార్ యాదవ్ ని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వైయస్సార్సీపి పార్లమెంటు అభ్యర్థిగా ఎన్నుకోవటం జరిగిందన్నారు. రెండు నెలలలో జరగబోయే ఎన్నికలలో అఖండ మెజార్టీతో గెలిపించి, చరిత్ర తిరగరాయవలసినదిగా నరసరావుపేట పార్లమెంటు ప్రజలను, పల్నాడు ప్రజలను కోరుకుంటున్నాను అన్నారు. స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాల తరువాత ఈరోజు వరకు అనేక అగ్రకులాలకు చెందిన వారు పార్లమెంటు సభ్యులుగా ఉన్నారు. ఏ రోజైనా ఎస్సీ, ఎస్టి, మైనార్టీ, బీసీ వర్గానికి చెందిన పార్లమెంటు సభ్యులు లేరు. ఈరోజు ఒక బీసీని ఎన్నుకుంటే చరిత్ర తిరగ రాయవచ్చు, చెప్పు రేపు ఒక ఎస్టీ, ఎస్సీ, మైనార్టీ కావచ్చు, డబ్బు లేకపోయినా పార్లమెంట్ కి వెళ్ళవచ్చు అనే ఒక సంకల్పాన్ని ముందుకు తీసుకెళ్లిన వారవుతారన్నారు. కచ్చితంగా ఒక సామాన్యుడిని రాబోయే ఎన్నికలలో పార్లమెంట్ కి పంపించాలని అనిల్ కుమార్ యాదవ్ ని అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరుకుంటున్నాను అన్నారు.




## పల్నాడు జిల్లా ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలసిన సిఐ



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్

2009 బ్యాచ్‌కు చెందిన పి రమేష్ సిఐ గా పదోన్నతి పొంది ఇటీవల జరిగిన సాధారణ బది లీల్లో బాగంగా పల్నాడు జిల్లా చిలకలూరిపేట టౌన్ పోలీస్‌స్టేషన్ సిఐగా రావడం జరిగినది. ఈ సందర్భంగా ఎస్పీకి రిపోర్టు చేసి పుష్పగుచ్చం అందజేశారు. శాంతి భద్ర తల పరిరక్షణ కొరకు పాటు పడాలని, విధులను సమర్థ వంతంగా నిర్వర్తించాలని, రోడ్డు ప్రమాదాలపై దృష్టి సారించాలని, ప్రజల రక్షణ మరియు భద్రత కొరకు కృషి చేయాలని, విజిబుల్ పోలీసింగ్ ను పెంచాలని ఈ సందర్భంగా ఎస్పీ సూచించారు.

# ఎస్టీయు నూతన కౌన్సిల్ సమావేశం



వినుకొండ మేజర్ న్యూస్

పట్టణంలో ఎస్ టి యు ప్రాంతీయ కార్యాలయంలో నియోజకవర్గ ప్రాంతీయ పరిధిలో గల వినుకొండ, నూజెండ్ల, బొల్లాపల్లి, ఈపూరు మరియు శావల్యా పురం మండలాల ఎస్టియు వార్షిక, నూతన కౌన్సిల్ సమావేశం జరిగింది. వినుకొండ ప్రాంతీయ కార్యదర్శి వేముల ఆంజనేయులు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథులుగా ఎస్టియు పల్నాడు జిల్లా అధ్యక్షులు ఎల్వి రామిరెడ్డి, జిల్లా ప్రధాన కార్య దర్శి యు.చంద్రజిత్ యాదవ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ఎం సుభాని, వినుకొండ మండల ఎంఈఓ సయ్యద జఫ్రుల్లాఖాన్, శావల్యాపురం ఎంఈఓ ఎం సాంబశివరావులు విచ్చేశారు. కార్యక్రమంలో భాగంగా జిల్లా అధ్యక్షులు ఎల్వి రామిరెడ్డి మాట్లాడుతూ ఎస్టియు సంఘం నిరాహార దీక్ష చేసి మరీ సాధించి పెట్టిన అప్రెంటిస్ విధానానికి తూట్లుపడేలాగా తిరిగి రాబోయే డీఎస్సీ నోటిఫికేషన్ నందు అప్రెంటిస్ విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టడాన్ని తీవ్రంగా ఖండించారు. ప్రతి ఏటా ఉద్యోగ నోటిఫికేషన్లను విడుదల చేస్తామని చెప్పిన ఎన్నికల హామీ మేరకు అప్రెంటిస్ విధానం లేకుండా అన్ని ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేసేలా మెగా డియస్సీ నోటిఫికేషన్ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రధాన కార్యదర్శి యు చంద్రజిత్ యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల సమ యంలో ఉద్యోగులకు ఇచ్చిన హామీలలో ప్రముఖంగా వారం రోజుల్లో సిపిఎస్ ను రద్దు చేస్తామని తెలిపి, ప్రభుత్వం ఏర్పడి ఐదు సంవత్సరాలు పూర్తి అవుతున్నప్పటికీ సిపిఎస్ రద్దు చేయకపోగా జిపిఎస్ అంటూ మరో కొత్త విధానాన్ని తెరమీదకు తీసుకువచ్చి ఉపాధ్యాయుల గొంతు కోశారన్నారు. కనుక వెంటనే రాష్ట్ర ప్రభుత్వం సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని, ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ఎం సుభాని మాట్లాడుతూ వెంటనే ప్రభుత్వం రాష్ట్రంలోనే ఉద్యోగ ఉపాధ్యాయులకు ఐ ఆర్ ప్రకటన చేయాలని, పెండింగ్ లో ఉన్న డీఎలను వెంటనే విడుదల చేయాలని, ఉద్యోగులకు ఉన్న బకాయిలన్నీ వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

వినుకొండ ఎంఈఓ సయ్యద్ జఫరుల్లా ఖాన్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యా పరిష్కారంలో ఎస్టియు ఎప్పుడు ముందుంటుందని అదేవిధంగా ఉపాధ్యాయ సేవలో విద్యా, పాఠశాలల అభివృద్ధికై మరింతగా పాటుపడాలని కోరారు. శావల్యాపురం ఎంఈఓ ఎం సాంబశివరావు మాట్లాడుతూ విద్యా రంగ, పాఠశాలల సమస్యల పరిష్కారంలో ఎస్టీయూ ఎప్పుడు తన ప్రత్యేకతను చాటుకుంటుందని, రాష్ట్రంలోనే కాక జిల్లాలో కూడా అధిక సంఖ్యలో ఉపాధ్యాయుల మన్ననలను ఎస్టియు చూరగొన్నదని అదేవిధంగా తమ కార్యకలాపాలను కొనసాగించాలని కోరారు. తదుపరి వినుకొండ ప్రాంతీయ పరిధిలోని కల ఐదు మండలాలలో ప్రమోషన్ పొందిన ఉపాధ్యాయులు అందరికీ అతిధుల సమక్షంలో ఘన సత్కారం చేశారు. కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్ కె కరిముల్లా, రాష్ట్ర కౌన్సిలర్ ఎస్ రాజేశ్వరరావు, కే వెంకటేశ్వర్లు, పిడుగురాళ్ల ఏరియా కార్యదర్శి కె రామలింగయ్య, సత్తెనపల్లి ఏరియా కార్యదర్శి షేక్ మహబూబ్ సుభాని(సుబ్బు),ఏషియా, కె.శ్రీనివాసరావు, వినుకొండ నూజెండ్ల, బొల్లాపల్లి, ఈపూరు మరియు శావల్యాపురం మండలాల ఎస్ టి యు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, జిల్లా కార్యవర్గ సభ్యులు, ఎస్ టి యు కార్యకర్తలు, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బీసీల జోలికి వస్తే ఊరుకోం: బీసీ సంఘం నాయకులు



పిడుగురాళ్ల టౌన్, మేజర్న్యూస్:

వైసీపీ కౌన్సిలర్ భర్త మహంకాళీ నీలంరాజును ఎమ్మెల్యే కాసు మహేష్రెడ్డి బెదిరించదాన్ని బీసీ నాయ కులు తీవ్రంగా ఖండించారు. శుక్రవారం పిడుగు రాళ్ల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. పట్టణ తెలుగుదేశం,జనసేన పార్టీ బీసీ నాయకులు రాష్ట్ర కార్యదర్శి తురక వీరస్వామి,పల్నాడు జిల్లా వడ్డెర సాధికార సమితి కన్వీనర్ వేముల ఆంజనేయులు, జనసేన పార్టీ జిల్లా జాయింట్ సెక్రటరీ దూదేకుల ఖాసీం సైదా మాట్లాడుతూ నిన్న గురజాల పట్టణానికి చెందిన 12వ వార్డు వైసీపీ కౌన్సిలర్ భర్త మహంకాళీ నీలంరాజు బీసీ(వడ్డెర) కులానికి చెందిన వ్యక్తిని బెదిరించే విధంగా ఎమ్మెల్యే కాసు మాట్లాడారన్నారు. ఒక బీసీ కులానికి చెందిన వ్యక్తిని బెదిరిస్తూ సాయంత్రం వరకు వెయిట్ చేస్తా ఉంటే పార్టీలో ఉండు లేకపోతే రాజీనామా చేసి వెళ్ళు అంతేగాని కుప్పగంతలు వేయబాకు అని ఎమ్మెల్యే కాసు మాట్లాడన్నారు.లేదా ఇచ్చిన డబ్బులు కక్కిస్తా అని బెదిరించడాన్ని తీవ్రంగా ఖండించారు. పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు వల్లపు రామకృష్ణ, రాష్ట్ర కుమ్మర శాలివాహన సాధికార సమితి నాయకులు నడికుడి వెంకటేశ్వరరావు,జిల్లా ప్రోగ్రామ్ కమిటీ సభ్యులు దూదేకుల సలీం మాట్లాడుతూ బీసీల పట్ల ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే బీసీ వడ్డెర సామాజిక వర్గానికి చెందిన నీలంరాజుతో అలా దురుసుగా ప్రవర్తించరన్నారు. ఆ విధంగా దురుసుగా మాట్లాడగలరా అని ప్రశ్నించారు. విలేకరుల సమావేశంలో నీలంరాజు శివయ్య. పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి కుంచపు గంగరాజు,పట్టణ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి జమ్మిశెట్టి రామకృష్ణ,జనసేన పార్టీ మండల కార్యదర్శి కొండేపూడి వంశీ,పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు సుతారు నాగమల్లేశ్వరరావు, గురజాల నియోజకవర్గం బీసీ సెల్ ఉపాధ్యక్షులు తురక పిచ్చారావు,పట్టణ టీఎన్టిసి అధ్యక్షులు యరగాని వెంకట్,పట్టణ వడ్డెర సాధికార సమితి కన్వీనర్ కుంచపు శ్రీనివాసరావు, పట్టణ గౌడ్ సంఘం నాయకులు యడవల్లి శ్రీను,రాష్ట్ర ఎంబీసీ సాధికార సమితి సభ్యులు బిజ్జిలి వెంకట్రావు,పల్నాడు జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులు ఉసిరికాయలు అంకారావు, గురజాల నియోజకవర్గం బిసి సెల్ అధికార ప్రతినిధి తాళ్ల వాసు, రజక సంఘం నాయకులు వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

# దంటు జయమ్మ పార్థివదేహానికి ఘన నివాళులర్పించిన మల్లెల రాజేష్

## మట్టి ఖర్చులకు నిమిత్తం ఇరవై వేల రూపాయలు అందజేసిన మల్లెల

యడ్లపాడు, మేజర్న్యూస్

మండలంలోని ఉన్నవ గ్రామానికి చెందిన దంటు జయమ్మ మృతి చెందడం జరిగింది. సమాచారం తెలుసుకున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్నాయుడు గ్రామానికి వెళ్లి జయమ్మ పార్థివదేహాన్ని సందర్శించి ఘన నివాళి అర్పించారు. జయమ్మ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి మట్టి ఖర్చులు నిమిత్తం 20 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల వైయస్సార్సీపీ అధ్యక్షులు ఘంటా శంకర్,



మర్రిపాలెం సొసైటీ ఛైర్మన్ ఓరుగంటి పూర్ణయ్య, ఎంపీటీసీ సభ్యులు గుత్తి సింగయ్య, యడ్లపల్లి శ్రీరామమూర్తి, సర్పంచ్ దంటు సరళారామారావు, ఉప సర్పంచ్ శ్రీధర్, దంటు ఏసోబు,.గల్లా ప్రభాకరరావు, గల్లా వీరరాఘవయ్య, దాసరి శ్రీనివాస రావు, మానుకొండ విజయభాస్కరరెడ్డి, వైయస్ కరిముల్లా, పంగులూరి వెంగళరాయుడు, గణపవరం సొసైటీ అధ్యక్షులు మంగు ఏడుకొండలు, మండల వైయస్సార్సీపీ అధ్యక్షులు గుత్తా వేమలయ్య, మానుకొండ శేషిరెడ్డి దండా నాగేశ్వరరావు, చిన్నకాపు లక్ష్మీనారా యణ, పందుల బుల్లబ్బాయి, అల్లడి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కాసుకి బీసీలపై చిత్తశుద్ధి లేదన్న బీసీ సంఘం



పిడుగురాళ్ల రూరల్ మేజర్న్యూస్

గురజాల పట్టణానికి చెందిన బీసీ కులానికి చెందిన 12వ వార్డు కౌన్సిలర్ భర్త నీలం రాజుని ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి బెదిరించే ధోరణిలో మాట్లాడడాన్ని నిరసిస్తూ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటుచేశారు. బీసీ సంక్షేమ సంఘం నాయకులు మాట్లాడుతూ బీసీలు పట్ల మహేష్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే బీసీ సామాజిక వర్గానికి సంబంధించిన నీలం రాజుతో అలా దురుసుగా ప్రవర్తించేవారు కాదన్నారు.ఈ కార్యక్ర మంలో నియోజకవర్గ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కొక్కెర కొండలు,పట్టణ అధ్యక్షులు యడవల్లి కొండలు గౌడ్,పట్టణ ప్రధాన కార్యదర్శి దూదేకుల ఖాసీం సైదా, నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ దూదేకుల సలీం, నియోజకవర్గ ఉపాధ్యక్షులు కేకర్ల గిరి,పట్టణ ఉపాధ్యక్షులు అనంతుల శ్రీనివాసరావు,శేషగిరి,నడికోట సత్యనారా యణ, కర్పూరపు కోటేశ్వరావు, దూదేకుల భాష,యుగాల రామా రావు, దూదేకుల ఖాసీం సైదా, కిషోర్, మస్తాన్, సిలార్, దంతాల దేవేందర్ పాల్గొన్నారు.

# సత్తా చాటిన ఏఎంజీ డిగ్రీ కళాశాల విద్యార్థినిలు



చిలకలూరిపేట, మేజర్న్యూస్

పట్టణంలోని స్వచ్ఛంద సేవా సంస్థ ఏఎంజీ డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థులు తమ ప్రతిభను కనపరిచారు. జాతీయ స్థాయిలో జరిగిన సీనియర్ ఫుట్ బాల్ ఛాంపియన్ షిప్ 2024 పోటీల్లో ఆంధ్ర జట్టు తరపున ఏ ఎం జి విద్యార్థులు ఐదుగురు పాల్గొన్నారు. ఈ జట్టుకు ఏఎంజీ విద్యార్థిని టి.అంజలి కెప్టెన్గా నేతృత్వం వహించి ంది. తెలంగాణలోని షాద్ నగర్లో జరిగిన ఈ పోటీల్లో ఆంధ్ర తో పాటు తెలంగాణ, ఝార్ఖండ్ మహారాష్ట్రకు చెందిన జట్లు పోటీ పడ్డాయి. కాగా ఆంధ్ర జట్టు ద్వితీయ బహుమతిని సాధించడంతో పాటు షీల్డ్, సర్టిఫికెట్ను సాధించారు. ఈ సందర్భంగా ఏం ఎం జి డైరెక్టర్ డాక్టర్ అరుణ్కుమార్ కంటి మహంతి కెప్టెన్గా వ్యవహరి ంచిన అంజలితోపాటు జట్టు సభ్యులు ఎల్.పావని, ఎస్.సాగర్ రాణి, టి.జ్యోతిర్మయి, పి.పూజితలను ఆయన అభినందించారు. చదువుతో పాటు క్రీడల్లో కూడా ఉత్తమ ప్రతిభ విద్యార్థులను భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆయన కోరారు. అభినందించిన వారిలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పి లావణ్య, స్పోర్ట్ ఇంచార్జ్ ఎం.సరళ తదితరులు ఉన్నారు

# మెగా డీఎస్సీ ఇవ్వకుంటే మెగా ఓటమి తప్పదు

## ఏఐవైఎఫ్ పల్నాడు జిల్లా కన్వీ నర్ సిపిఐ సుభాని

చిలకలూరిపేట, మేజర్న్యూస్

ఎన్నికల ముందు మెగా డీఎస్సీ ఇస్తామని చెప్పి ఐదేళ్ళగా నిరుద్యోగులను ఊరించి మెగా మోసం చేశారని అంతే కాకుండా అప్రంటిస్ విధానం తీసుకువచ్చి నిరుద్యోగులను నిలువునా మోసం చేశారని అఖిలభారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ పల్నాడు జిల్లా కన్వీనర్ సిపిఐ సుభాని అన్నారు. శుక్రవారం నాడు చిలకలూరిపేట సిపిఐ కార్యాల యంలో విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాణ్యమైన విద్య, ఉన్నత విద్యా ప్రతి ఒక్కరికి అందాల ని పదే పదే చెప్తున్న ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి విద్యార్థులకు పాఠాలు చెప్పే ఉపాధ్యాయ ఉద్యోగాలే భర్తీ చేయలేదన్నారు. నాడు నేడు పేరుతో కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారు. నీ పాఠశాలలో ఉపా ధ్యాయులు లేకపోతే ఖర్చు అంతా వృధా కాదా అని ఆయన ప్రశ్నిం చారు. ఎన్నికల ముందు రాష్ట్రంలో 25000 ఉపాధ్యాయు లు ఖాళీగా ఉన్నాయని, వాటిని మెగా డీఎస్సీ ద్వారా భర్తీ చేస్తామని, ఐదేళ్ళుగా ఊరించి ఊరించి ఇప్పుడు చావు కబురు చల్లగా చెప్పినట్లు 6100 ఇవ్వటం మెగా మోసం అన్నారు. అందులోనూ అప్రెంటిస్ విధానం తీసుకు వస్తు న్నారని అప్రెంటిస్ విధానం రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఏఐవై ఎఫ్ నియోజక వర్గ నాయకులు మల్లిఖార్జున్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర భవిష్యత్తు కోసం తెదేపా విజయానికి కృషి చేయండి

### మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్

పెదకూరపాడు మేజర్‌న్యూస్:



వైకాపాలనలో రాష్ట్రం అంధకారమయంగా మారిందని, అభివృద్ధి శూన్యమని, వ్యవస్థలన్నీ నిర్వీర్యం చెంది రాష్ట్ర భవిష్యత్తు ప్రమాద భరితంగా మారిందని, రాష్ట్ర భవిష్యత్తు కోసం తెదేపా విజయానికి కృషి చేయాలని పెద్దకూరపాడు మాజీ శాసనసభ్యులు కొమ్మాలపాటి శ్రీధర్ దిశా నిర్దేశం చేశారు. పెదకూరపాడు గ్రామంలోని శ్రీ సాయి శ్రీనివాస కళ్యాణ మండపం నందు శుక్రవారం పెదకూరపాడు, అమరావతి మండలాల క్లస్టర్,యూనిట్,బూత్ కన్వీనర్స్ ఇంటిగ్రేటెడ్ శిక్షణ కార్యక్రమంలో పెదకూరపాడు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్చార్జీలు గ్రామాల్లోని ప్రజలతో మమేకమై వైకాపా ప్రభుత్వ లోపాలను వివరించాలని, ఓటర్ల జాబితా పరిశీలన ,బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ తదితర కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లే విధంగా సమాయత్తం కావాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల పరిధిలో ఇంటింటికి వెళ్లి జాబితాలోని లోటుపాట్లను పరిశీలించాలన్నారు. సామాజిక మాధ్యమాలలో పార్టీ పరంగా ప్రచారాలు పార్టీ మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకు వెళ్ళటం లక్ష్యంగా చేసుకొని తెదేపా శ్రేణులంతా శ్రమించాలని కోరారు. బూత్ కన్వీనర్లు క్లస్టర్ యూనిట్ ఇన్చార్జీలు గ్రామ మండల కమిటీలను సమన్వయం చేసుకుంటూ తెదేపా జనసేన పార్టీల ఉమ్మడి అభ్యర్థి గెలుపే ధ్యేయంగా ముందుకు సాగాలన్నారు. బాగా పనిచేసిన ఇన్చార్జిలను అభినందించారు.

ఈ కార్యక్రమంలో పెద్దకూరపాడు మండల పార్టీ అధ్యక్షుడు అర్తిమల్ల రమేష్, వడ్లమూడి అప్పారావు బెల్లంకొండ రాంగోపాల్రావు అజుముల్లా ముంతాజ్ మరియు అమరావతి మండల నాయకులు, క్లస్టర్, యూనిట్ బూతుల కన్వీనర్లు పాల్గొన్నారు.

## బీసీల జోలికి వస్తే చూస్తూ ఊరుకోం

### ఎమ్మెల్యే కాసు వ్యాఖ్యలను ఖండించిన బిసి నేతలు



దాచేపల్లి,మేజర్ న్యూస్ :

గురజాల చెందిన మహంకాళి నీలం రాజును ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి మందలించడాన్ని రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి బత్తుల రాంబాబు, బీసీ నాయకులు ఖండించారు. శుక్రవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశం లో వారు మాట్లాడారు. గురజాల పట్టణానికి చెందిన 12వ వార్డు వైసీపీ కౌన్సిలర్ భర్త మహంకాళీ నీలంరాజు బీసీ(వడ్డెర) కులానికి చెందిన వ్యక్తిని గురజాల ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి అధికారం ఉందన్న భావనతో బీసీ కులానికి చెందిన వ్యక్తి ని బెదిరిస్తూ సాయంత్రం వరకు వెయిట్ చేస్తా పార్టీలో ఉంటే ఉండు లేదా రాజీనామా చేసి వెళ్ళు అని వ్యాఖ్యానించడమే కాకుండా, ఇచ్చిన డబ్బులు కక్కిస్తా అని బెదిరించడాన్ని వారు తప్పు పట్టారు. దాచేపల్లి పట్టణ బీసీ నేత వేముల కృష్ణ, మాజీ ఎంపీటీసీ గుంజే పూర్ణ మాట్లాడుతూ బీసీల పట్ల ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే బీసీ వడ్డెర సామాజిక వర్గానికి చెందిన నీలంరాజుతో అలా దురుసుగా ప్రవర్తించరన్నారు. అదే అగ్రకులానికి సంబంధించిన వ్యక్తులతో ఆ విధంగా దురుసుగా మాట్లాడగలరా... అని ప్రశ్నించారు. కాగా, మాచవరం పోలీస్ స్టేషన్ కి తీసుకువెళ్లి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదయిందని నీలంరాజును శివయ్య స్వామి మాలలో ఉన్నాడని చూడకుండా దారుణంగా కొట్టడం సిగ్గుచేటన్నారు. దాచేపల్లి పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి కుంచపు గంగరాజు,పట్టణ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి జమ్మిశెట్టి రామకృష్ణ,జనసేన పార్టీ మండల కార్యదర్శి కొండేపూడి వంశీ,పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు సుతారు నాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టినట్లయితే డీఎస్పీ పర్యవేక్షణలో జరగాలన్నారు. గురజాల మున్సిపాలిటీ లో 20 వార్డులు ఉన్నాయి. రాజకీయ పార్టీలో ఎవరైనా ఏ పార్టీ అయినా మారొచ్చుని ఉదాహరణకి టిడిపి నుండి గెలిచిన ఎమ్మెల్యేలు మద్దాలి గిరి,వల్లభనేని వంశీ టిడిపికి రాజీనామా చేయకుండా మీ పార్టీలో జాయిన్ అయ్యారని మరి మీరు ఎందుకు అడగలేదు ఎమ్మెల్యేలను కూడా రాజీనామా చేయమని అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో వేముల నరసింహారావు, ఇర్ల శీను, ఏడు కొండలు, గోగుల శీను, నాయకులు, వెంకట్రావు పాల్గొన్నారు.

## అందరికీ ఆత్మీయ ఆహ్వానం: ఎమ్మెల్యే కాసు

పిడుగురాళ్ల టౌన్, మేజర్ న్యూస్

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి శుభాశీస్సులతో..పిడుగురాళ్ల – జానపాడు రోడ్డు రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జి శంకుస్థాపన మహోత్సవ కార్యక్రమానికి ఆత్మీయ ఆహ్వానం పలికారు ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి ఈ మేరకు మీడియాకు ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం ఉదయం 10.30 నిముషాలకు జానపాడు రోడ్డులోని వాసవి ఆర్యవైశ్య కళ్యాణ మండపం సమీపంలో పిడుగురాళ్ల ప్రజల 5 దశాబ్దాల చిరకాల వాంఛ అయిన పిడుగురాళ్ల పట్టణంలోని – జానపాడు రోడ్లో రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణం నిమిత్తము రూ. 52 కోట్ల నిధులతో నిర్మాణం కొరకు శంకుస్థాపన మహోత్సవము శిలాఫలకం ఆవిష్కరణ కార్యక్రమం జరుగును అన్నారు. కావున ఈ కార్యక్రమానికి గురజాల నియోజకవర్గ ప్రజలు, ప్రజా ప్రతినిధులు, అన్ని రాజకీయ పార్టీ నాయకులు,



కార్యకర్తలు, ప్రజా సంఘాల వారు, వ్యాపార వర్గాల వారు, స్వచ్ఛంద సంస్థల వారు, ప్రభుత్వ అధికారులు, పాత్రికేయ సోదరులు, అందరూ తప్పక విచ్చేసి కార్యక్రమాము విజయవంతం చేయవలసిందిగా కోరు చున్నామన్నారు.

## వైకాపాను సాగనంపడానికి ప్రజలు సిద్ధం: బ్రహ్మారెడ్డి



రెంటచింతల మేజర్ న్యూస్

ప్రజల్లో వైకాపా పాలనపై తిరుగుబాటు ప్రారంభమైందని వైకాపాను సాగనంపడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెదేపా మాచర్ల నియోజకవర్గ ఇన్చార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. శుక్రవారం రెంటచింతలలో పలువురు వైకాపా నాయకులు తెలుగుదేశంపార్టీలో చేరిక సందర్భంగా వారికి బ్రహ్మారెడ్డి తెదేపా కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం స్థానిక తెదేపా నేతలతో కలిసి ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత నాలుగు సార్లు ఎన్నికైన ఎమ్మెల్యే నియోజకవర్గ ప్రజలకు ఏం వరగపెట్టారని ప్రశ్నించారు. పలు గ్రామాల్లో తాగునీటి సమస్య నెలకొందని,గ్రామాల్లో నీళ్ల వ్యాపారాన్ని ప్రోత్సహిస్తూ ప్రజల్ని దోపిడీ చేస్తున్నారన్నారు. తనకు లాభం తెచ్చే లిక్కర్ వ్యాపారాన్ని వాడవాడలా బెల్ట్‌షాపులు పెట్టి అమ్మిస్తున్నాడని విమర్శించారు. వరికపుడిసెల వాగ్దానం, మాచర్ల పట్టణానికి బుగ్గవాగు రిజర్వాయర్ నుంచి మంచినీరు వంటి ఎమ్మెల్యే చేసిన ఐదు హామీలు నేటికీ అమలుకాని దౌర్భాగ్యపు పరిస్థితి గమనించాలన్నారు. అడుగడుగునా అవినీతి, చివరకు ఉపాధి హామీ కూలీల విషయంలో అవినీతి చోటు చేసుకుని పేదవాడి రక్తాన్ని పీల్చుకుంటూ వేల కోట్ల అవినీతితో పడగలెత్తిన పిన్నెల్లి సోదరులను ఓడించడానికి అందరూ సిద్ధంగా ఉండి ఈ నియోజకవర్గానికి దరిద్రం ఎప్పుడు పోతుందా అని ఎదురుచూస్తున్నార న్నారు. ఏ ఒక్క వర్గాన్ని సంతృప్తి పరచని వైకాపా పాలనను ప్రజలు గమనిస్తున్నారని, రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం జనసేన కూటమి 140 సీట్లు సాధించి అధికారంలోకి రాబోతుందన్నారు. దుర్మార్గుల ఆటలు కట్టించాలంటే తనకు ఒక్క అవకాశం ఇవ్వాలని ఆయన కోరారు.

ఆయన సమక్షంలో తెదేపాలో చేరిన వారిలో తుమ్మా జోజిరెడ్డి, మాలపాటి రాయపురెడ్డి, ఆవుల చిన వెంకటేశ్వర్లు, తాయ అనిల్, అడపా బసివిరెడ్డి తదితరులున్నారు. సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు అబ్బిరెడ్డి, సుమంత్ రెడ్డి, రాజారెడ్డి, రైతు విభాగం నేత చేర్రెడ్డి కృష్ణారెడ్డి, నారాయణపురం శ్రీను, నాళం బాబు, మరియదాసు, సిద్దయ్య, దండే శివయ్య తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న ప్రత్తిపాటి ఫౌండేషన్ అన్న క్యాంటీన్ సేవలు

చిలకలూరిపేట, మేజర్‌న్యూస్



అన్న క్యాంటీన్ ద్వారా పేదలకు నాణ్యమైన, రుచి కరమైన భోజనాలు సరఫరా చేస్తున్నారు. శుక్రవారం కల్యాణి సెంటర్‌లో ఏర్పాటుచేసిన అన్న క్యాంటీన్ ద్వారా 648 మందికి భోజన సదుపాయం కల్పించారు. అన్న క్యాంటీన్ వద్ద తెదేపా నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా సేవలు అందిస్తున్నారు. శుక్రవారం అన్న క్యాంటీన్ వద్ద షేక్ కరీమ్, తూబాడు సుభాని ,షేక్ ఉమర్, షేక్ ఖాజా, తిరుమలశెట్టి శ్రీనివాసరావు, జవ్వాజి బుచ్చిబాబు, తదితరులు సేవలు అందించారు.


విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్య

అక్షరానికి నైతికతను అద్ది దేశవ్యాప్తంగా 23 ఎడిషన్లతో సామాజిక న్యాయం వైపు మళ్ళించే యజ్ఞం చేపట్టిన "నేటి దినపత్రిక సూర్య" అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ యజ్ఞంలో "నేటి దినపత్రిక సూర్య" అక్షర సైనికులను మరి కొంత మందిని నియమించుకోవాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా పల్నాడు జిల్లాలో ఖాళీగా ఉన్న మండలాలకు విలేకరులు కావలెను. ఆసక్తిగల వారు సంప్రదించగలరు.

చిలకలూరిపేట రూరల్, నాదెండ్ల, నరసరావుపేట రూరల్, నరసరావుపేట క్రైం, బెల్లంకొండ, ముప్పాళ్ళ, అచ్చంపేట, క్రోసూరు, అమరావతి, రొంపిచర్ల, నకరికల్లు

బి.నరసింహారావు, బ్యూరో ఇన్‌చార్జి
సెల్ : 98499 96624